



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
అక్టోబర్ 20, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




2లో

## రైతు భరోసాపై తుమ్మల నాగేశ్వరరావు చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు: కేటీఆర్

చేతకానితనంతో రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదన్న కేటీఆర్

వానాకాలం సీజన్‌లో రైతుబంధు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టారన్న కేటీఆర్

రైతుబంధును వాయిదా మీద వాయిదా వేస్తూ వచ్చారన్న కేటీఆర్



2లో

## 'తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర'

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్



2లో

## బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు: హరీశ్ రావు

గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు

శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజ్ శ్రవణ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

# గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి



## పోలీసులకు సీఎం రేవంత్ సూచన

విద్యార్థులు కూడా ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి

పరీక్షలు తరుచూ వాయిదా వేస్తే విద్యార్థులు నష్టపోతారన్న సీఎం

కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్న ముఖ్యమంత్రి

"విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాను... ఆందోళన విరమించి పరీక్షలకు సిద్ధం కావాలని కోరుతున్నాను... మోసగాళ్ళ మాటలు విని మోసపోవద్దు. అలాగే పోలీసులు కూడా ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని కోరుతున్నాను" అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అకాడమీలో పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ... తరుచూ పరీక్షలు వాయిదా వేయడం వల్ల విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. అభ్యర్థులు గతంలో పరీక్షల కోసం ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ, లైబ్రరీల చుట్టూ తిరిగే వారన్నారు. కానీ వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు తాము సమయానికి నోటిఫికేషన్ ఇచ్చి, ఉద్యోగాలు ఇస్తున్నామని, కాబట్టి కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి

# 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు



రాజధాని అమరావతి నిర్మాణం పునఃప్రారంభం

సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేసిన చంద్రబాబు

అమరావతికి లక్ష కోట్లు ఖర్చవుతుందని తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం

గత ఐదేళ్లుగా మూలనపడిన రాజధాని అమరావతి పనులు నేడు మళ్లీ పట్టాలెక్కాయి. సీఆర్డీయే కార్యాలయ పనులకు ప్రారంభోత్సవం చేయడం ద్వారా సీఎం చంద్రబాబు అమరావతి పునర్ నిర్మాణానికి నేడు తెరలేపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశామని వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి






# నేడే మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం

## అధ్యక్ష కార్యదర్శులుగా బెల్దే రమేష్,బచ్చు నగేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19:మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులుగా బెలిదే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తా లు ఆదివారం కీసర లోని కేబీఆర్ ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా,ఎమ్మెల్సీ బుగ్గారపు దయానందం గుప్తా, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ కుమార్ సంఘీ గుప్తా, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తాలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో నేతి రాముల గుప్తా,రేణిగుంట్ల గణేష్ గుప్తా,చింతల రవికుమార్ గుప్తా,ఉప్పల శారద గుప్తా,అర్థం లక్ష్మయ్య గుప్తా,బచ్చు విలాస్ గుప్తా, కొండే మల్లికార్జున గుప్తా,ఇరుకుల రామకృష్ణా గుప్తా, అగీర్ వెంకటేష్ గుప్తా,తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, గంప శ్రీనివాస్ గుప్తా,పసుపునూరి హరినాథ్ గుప్తా,గన్ను తిరుపతయ్య గుప్తా,తాడేపల్లి వెంకటేశం గుప్తా,చందా నాగభూషణం గుప్తా,పెద్ది నాగరాజు గుప్తా,కటకం శివకుమార్ గుప్తా,చింతా బాలయ్య గుప్తా, సముద్రాల హరినాథ్ గుప్తాలు హాజరవుతారని,జిల్లాలోని ఆర్యవైశ్య ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు బెల్దే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తాలు కోరారు.








ఆరు రోజుల్లో 70 విమానాలకు

## బాంబు బెదిరింపులు..

ఎయిర్‌లైన్స్ సీఈఓలతో భేటీ



తూచా తప్పకుండా

## అమలవాల్సిందే

బాల్య వివాహ నిషేధ చట్టంపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

వ్యక్తిగత చట్టాలు అడ్డుకావని వ్యాఖ్య

# 420లకు నా విజన్ అర్థంకాదు: సీఎం చంద్రబాబు

వెల్లడించారు. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు... కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారని ఎద్దేవా చేశారు.

"నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు... తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్ అనే నినాదం ఉండేది. ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం**

రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని... తమ వద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. అమరావతిని పట్టుకుని శ్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. వర్షాలకు చెన్నై, హైదరాబాద్ లో నీళ్లొచ్చాయి. బెంగళూరులో జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్లు వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు.

**పనులు జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి**

అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్ల లో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా.



**సుందర నగరంగా అమరావతి నిర్మాణం**

1,631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది... నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు... అరాచకం శాశ్వతం కాదు... మనం చేసే మంచి పనులే శాశ్వతం. అమరావతిలో గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు.

# 6 రోజుల్లో 70 విమానాలకు బాంబు బెదిరింపులు

## ఎయిర్‌లైన్స్ సీఈఓలతో భేటీ




భారత్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపుల పర్వం తీవ్ర కలకలం రేపుతోంది. అటు దేశీయంగా నడిచే వాటితోపాటు విదేశాలకు వెళ్తున్న అనేక ఎయిర్‌లైన్స్ వరసగా బాంబు బెదిరింపులు వస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. గడిచిన ఆరు రోజుల్లో ఏకంగా 70 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయంటే.. వీటి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఓవైపు అధికారులు, కపౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ నకిలీ బెదిరింపులపై దర్యాప్తు జరుపుతున్నప్పటికీ పరిస్థితులో మార్పు కనిపించడం లేదు. ఈ క్రమంలో తాజాగా 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ' (బీసీఏఎస్) అప్రమత్తమైంది. విమానయాన సంస్థల సీఈఓలతో శనివారం సమావేశమైంది. ఢిల్లీలోని రాజీవ్ గాంధీ భవన్‌లోని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో.. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించే బెదిరింపులను ఎదుర్కోవడానికి స్టాండర్డ్ ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌ఓపీ) అనుసరించాలని సీఈవోలను కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్న వేళ.. ప్రయాణికులకు అసౌకర్యం, క్యారియర్‌లకు నష్టం కలగకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించింది. బెదిరింపులు, వాటి పట్ల తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయాలని కోరింది. ఇక గత వారం రోజులుగా 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. శనివారం ఒక్కరోజే వివిధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు 30కి పైగా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇప్పటివరకు జరిపిన విచారణలో బెదిరింపులు వచ్చిన బెదిరింపులు వాటిలో ఐపీ (ఇంటర్నెట్ ప్రోటోకాల్) చిరునామాలు లండన్, జర్మనీ, కెనడా, యూఎస్ నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# రైతు భరోసాపై తుమ్మల చేతులెత్తేస్తున్నట్లుగా ప్రకటన చేశారు: కేటీఆర్



రైతు భరోసాను రేపో... మాపో ఇస్తామని ప్రభుత్వం ఇప్పటి వరకు చెబుతూ వచ్చిందని, కానీ ఈరోజు తుమ్మల నాగేశ్వరరావు మాత్రం చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. చేతకానితనంతో రైతులను మోసం చేస్తామంటే ఊరుకునేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. వానాకాలం సీజన్‌లో రైతుబంధును ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, తద్వారా లక్షలాదిమంది రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు. రైతుబంధు విషయంలో వాయిదా మీద వాయిదా వేస్తూ వచ్చిన ప్రభుత్వంపై అప్పుడే తమకు అనుమానం కలిగిందని తెలిపారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వదిలి పెట్టరన్నారు. ఎన్నో హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... గద్దెనెక్కాక రైతులను ఏడిపిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నదాతల ఉసురు తగులుతుందని కేటీఆర్ శాపనార్థాలు పెట్టారు. రైతుబంధు పేరుతో కేసీఆర్ రూ.10 వేలు ముష్టి వేస్తున్నాడని, తాము రూ.15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడకు పోయాడని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టి... వారి జీవితాలను నాశనం చేసి... లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేయడానికి డబ్బులు ఉంటాయి కానీ... రైతులకు రూ.7,500 కోట్లు ఇవ్వడానికి లేవా? అని ప్రశ్నించారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చి రైతులను గోస పెడుతున్నారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం అందించకుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తారన్నారు.



## ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి: రేవంత్‌కు ఈటల సవాల్

నిజామాబాద్: గ్రూప్-1 విషయంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ దుర్మార్గ జీవో ఇచ్చిందని, 29ని సడలించాలని నిరుద్యోగులు ఆందోళన నిర్వహిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగుల ఆందోళనకు బీజేపీ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు దీరి ఏడాది కావస్తోందని.. ఇప్పటి వరకు ఇచ్చినా ఏ హామీ సరిగా అమలు కావడం లేదని మండిపడ్డారు. 'ఏ రైతు అయినా రుణ మాఫీ కాకపోతే రెండు లక్షల రుణం తీసుకోండి రేవంత్ అన్నారు. నేను సీఎం కాగానే మాఫీ చేస్తామని అన్నారు. సూటిగా ఒకటే మాట అడుగుతున్నా. ప్రజా క్షేత్రంలో ఏం హామీలు ఇచ్చారో గుర్తు చేసుకోండి. పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని ప్రజలు భావిస్తున్నారు. పెంచిన పింఛన్లు దేవుడెరుగు.. ఉన్న పింఛన్లు ఎత్తేస్తున్నారు. దేవుళ్ళ మీద ఒట్లు వేశారు. గట్టు మీద పెట్టేశారు. రిటైర్డ్ అయ్యిన ఉద్యోగులకు సెటిల్ మెంట్‌లు చేసే పరిస్థితి లేదు. ఆర్థిక పరిస్థితి బాగాలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. ఉద్యమ కార్యాచరణ ప్రకటించబోతున్నారు.' అని ఈటల పేర్కొన్నారు.

# విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు

**లైబ్రరీ తెరవకపోవడంపై అసహనం**

**విశాఖపట్నంలో మంత్రి నారా లోకేశ్ పర్యటన**

**నెహ్రూ బజార్ లో ప్రాంతీయ గ్రంథాలయం, ఎలిమెంటరీ స్కూల్లో తనిఖీలు**

**గ్రంథాలయం మూసివేసి ఉండడాన్ని గుర్తించిన లోకేశ్**





మంత్రి నారా లోకేశ్ విశాఖలో పర్యటిస్తున్నారు. ఇవాళ నగరంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నెహ్రూ బజార్ లో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయాన్ని, మున్సిపల్ ఎలి మెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేశ్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణ యించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేశ్... కొద్దిసేపు వారితో సరదాగా గడి పారు. ఏ, బీ, సీ, డీ లు... రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమా ధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేశ్ ఫోటో దిగారు.

# గ్రూప్-1 విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించకండి

కాబట్టి కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు సూచించారు. నోటిఫికేషన్ ఇచ్చాక నిబంధనలు మార్చితే కోర్టులు కొట్టి వేస్తాయన్నారు. జీవో 55 ప్రకారం వెళితే ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నష్టం జరిగేదన్నారు. ఉద్యోగాల భర్తీపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో నిరుద్యోగులను వీళ్లు ఎప్పుడైనా కలిశారా? అశోక్ నగర్ వచ్చి మాట్లాడారా? ప్రగతి భవన్‌కు పిలిపించుకున్నారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. పరీక్షల నిర్వహణ విధానాన్ని హైకోర్టు సమర్థించిందన్నారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ముద్రగడ కుమార్తె క్రాంతి

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీలోకి చేరికలు తమపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చే ఒదుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల్లో అభివృద్ధికి ఊతమిస్తోందని, మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ పై ముద్రగడ పద్మనాభం తీవ్ర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఆ సమయంలో ముద్రగడ కుమార్తె క్రాంతి బాహాటంగా పవన్ కల్యాణ్ కు మద్దతు ప్రకటించారు. అటు, పిఠాపురంలో పవన్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానన్న ముద్రగడ... ఎన్నికల్లో పవన్ గెలవడంతో నిజంగానే తన పేరు మార్చుకున్నారు. తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకున్నట్టు గెజిట్ కూడా విడుదల చేశారు.

## 'తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర'

### కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. అందుకు జీవో నంబర్ 29 ఓ సంకేతమన్నారు బండి సంజయ్. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్ మాట్లాడుతూ..' తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతోంది. సోనియా జన్మదినం... నిరుద్యోగుల బలిదినం కాబోతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా దిగి రావాలి. గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాల్సిందే. నన్ను అరెస్ట్ చేసే దమ్ముందా?, నిరుద్యోగ ర్యాలీలో విధ్వంసం చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర, కేటీఆర్ ఓ యూజ్ లెస్ ఫెలో. నేను పేపర్ లీకేజీ చేసినట్లు ప్యామిలీతో కలిసి ప్రమాణం చేసే దమ్ముందా?. డ్రగ్స్ తీసుకుని చీకటి దందాలు సాగించిన బతుకు నీది. నా జోలికొస్తే... నీ చీకటి బతుకులను బయటపెడతా. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు బిడ్డా. కాంగ్రెస్‌తో కుమ్మక్కు రాజకీయాలు చేస్తోంది మీరు కాదా?, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, కాళేశ్వరం కేసులు రాకుండా చీకటి రాజకీయాలు చేస్తోంది మీరే. కాంగ్రెస్ తో పగలు ఫైటింగ్... రాత్రిళ్లు లవ్వింగ్ బతుకు మీది. తెలంగాణలో బీఆర్ఎస్ పనైపోయింది. జేసీబీ పెట్టి లేపినా బీఆర్ఎస్ లేచే పరిస్థితి లేదు. 2028లో తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. సికింద్రాబాద్ లో భజరంగ్ దళ్ కార్యకర్తలు, ప్రజలపై పోలీసుల లాఠీఛార్జ్ ను ఖండిస్తున్నా. ప్రశాంతంగా జరుగుతున్న ప్రదర్శనను అడ్డుకుని హింసను సృష్టించడం దారుణం.. పోలీసుల తీరు దుర్మార్గం' అని ధ్వజమెత్తారు.

## బండి సంజయ్ నిరసన తెలిపితే అడ్డుకోలేదు... మావాళ్లను అరెస్ట్ చేశారు: హరీశ్ రావు

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ వచ్చి గంటలపాటు నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపితే మాత్రం అరెస్ట్ చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్, ఇతర నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి అరెస్ట్‌ను హరీశ్ రావు ఖండించారు. బండి సంజయ్ గంటలపాటు నిరసన తెలిపినా అడ్డుకోలేదని, కానీ తమ పార్టీ నేతలను వెంటనే అరెస్ట్ చేయడంతోనే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఉన్న చీకటి ఒప్పందం బట్టబయలైందన్నారు. బీఆర్ఎస్ నేతల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును ఖండిస్తున్నట్టు తెలిపారు. రాజకీయాలు పక్కనబెట్టి ముందు విద్యార్థుల సమస్య పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపాలని హరీశ్ రావు హితవు పలికారు.

## తూచా తప్పకుండా అమలవాల్సిందే

### బాల్య వివాహ నిషేధ చట్టంపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

### వ్యక్తిగత చట్టాలు అడ్డుకావని వ్యాఖ్య



న్యూఢిల్లీ: బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని తూచా తప్పకుండా అమలు చేయాల్సిందేనని సుప్రీంకోర్టు పేర్కొంది. దాని అమలులో వ్యక్తిగత వివాహ చట్టాలతో పాటు మరే ఇతర చట్టాలూ అడ్డంకి కాజాలవని స్పష్టం చేసింది. వాటిలో ఏది ముందనే ప్రశ్న తలెత్తే సందర్భంలో బాల్య వివాహాల నిషేధ చట్టమే అమలవుతుందని పేర్కొంది. సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు 141 పేజీల తీర్పు వెలువరించింది. బాల్య వివాహాల కట్టడికి మరింత సమర్థమైన విధానాలను అమలు చేయాలంటూ దాఖలైన పిల్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. "బాల్య వివాహాలు ఒక సామాజిక రుగ్మత. బాలలకు, ముఖ్యంగా బాలికలకు ఆరోగ్యం, విద్య, ఉపాధితో పాటు జీవించే అవకాశాలనే ప్రశ్నార్థకం చేస్తుంది. కానీ భారత్‌లో బాల్య వివాహాలు ఇంకా ప్రబలంగా ఉండటం దురదృష్టకరం" అంటూ ఆవేదన వెలిబుచ్చింది. వాటి కట్టడికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా బాల్య వివాహాల నిషేధ అధికారులను నియమించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. చట్టం అమలు తీరుతెన్నులపై మహిళా, శిశు సంక్షేమ, హెూం శాఖలు మూడు నెలలకు ఓసారి సమీక్ష జరపాలని సూచించింది. బాల్య వివాహాలు తప్పని, వాటికి కఠిన శిక్షలు తప్పవని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. "వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లు, ఎస్పీలపై ఉంటుంది. ఇందుకోసం పోలీసు శాఖలో జువనైల్ విభాగాన్ని ఏర్పాటు చేయాలి" అని పేర్కొంది.



## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

### వినతిపత్రం అందించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు

మణుగూరు అక్టోబర్ 19, వార్త మిర్రర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం పిలుపులో భాగంగా శనివారం మణుగూరు డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మణుగూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో డిఎస్పీ రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న నిట్టా సుదర్శన్ పై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్) మణుగూరు డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న కావాలని కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి వారిపై పోలీసు వారు దృష్టి సారించి తొందరపడి కేసులు పెట్టకుండా విచారణ జరిపించి కేసులు నమోదు చేయాలని మాచర్ల శ్రీనివాస్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు కృష్ణ మోహన్, శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట్, నాయకులు మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 29 ని వెంటనే రద్దు చేయాలి

### - జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఐటిపాముల విజయ్ కుమార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చిన ఓపెన్ క్యాటగిరిలో కలపకుండా రిజర్వేషన్ కేటగిరీలో కలిపి మరో బీసీ, ఎస్సీ, ఎస్టీ కి అవకాశం లేకుండా మోసం చేస్తూ అగ్రవర్ణాలవారికి అవకాశం కల్పిస్తున్న జీవో 29 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐటిపాముల విజయ్ కుమార్ జీవో 29 ని రద్దు చేయాలని గత కొన్ని రోజులుగా శాంతియుత నిరసనల దీక్షలు చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులపై లాఠీచార్జి చేయడాన్ని. ఐటిపాముల విజయ్ కుమార్ తీవ్రంగా ఖండిస్తూ, అగ్రవర్ణ ఆదిపత్య కులాలకు అనుకూలంగా తీసుకువచ్చిన జీవో 29 ని రద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలను కాపాడాలి అని ఆయన కోరారు ఈ జీవో 29 రద్దు చేయకుంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడగట్టుకోవాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఒక ఉద్యమం రూపంలో ముందుకు వచ్చి ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామనీ. ఐటి పాముల విజయ్ కుమార్ హెచ్చరించారు



## రోడ్డును సొంత ఖర్చులతో మరమ్మతు చేయించిన ఎంబారి వెంకటేష్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో గౌడ సంఘ సభ్యులు మరియు ఎల్లమ్మ త్రోవ కి వెళ్ళే రైతులు, గ్రామ ప్రజలు నడవడానికి త్రోవ ఇబ్బందిగా ఉందని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎంబారి వెంకటేష్ ద్రుష్టి కి తీసుకు రాగా తక్షణమే స్పందించి తన సొంత ఖర్చుతో దారి లో గల గుంతలను పూడ్చి మరియు త్రోవకి ఇరువైపులా ఉన్న చెట్లను క్లీన్ చేసి జరిగింది. ఈ సందర్భంగా అల్లీపూర్ రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కార్యక్రమంనకు సహకరించి రోడ్డు మరమ్మాత్ చేయించిన ఎంబారి వెంకటేష్ కి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ కుటుంభ సభ్యులు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ ను పరామర్శించిన..ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కింద పడి ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హైదరాబాద్ లోని బృంగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాళ్ళ సురేష్ గౌడ్ ను పరామర్శించి అధైర్య పడవద్దని,అన్ని రకాలుగా అండగా ఉంటానని చెప్పి హాస్పటల్ యాజమాన్యంతొ మాట్లాడి మనో ధైర్యంనీ ఇవ్వడం జరిగింది. ఉప్పల వెంకటేష్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుక సత్యనారాయణ,తాళ్ల వెంకటయ్య, దారమోని గణేష్, ఖాజా,బుచ్చిబాబు, పాల్గొన్నారు.

# వానాకాలం రైతు భరోసా ను ఎగగొట్టటం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే.

### -వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లే అని తుమ్మల చేసిన ప్రకటనపై కేటీఆర్ ఆగ్రహం.

### -వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా వేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్

రంగారెడ్డి జిల్లా ( వార్త మిర్రర్ ప్రతినిధి ) = అక్టోబర్ 19 :....కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు వీపు చింతపండు చేస్తారు. ఎద్దు ఏడ్చినా ఏవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు ఉసురు తప్పదు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిఫాయి ఎక్కడ?పేదల కడపు కొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు



డబ్బులుంటాయా?మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా? పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను దగా చేశావ్. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నావ్. రైతులతో చెలగాటమాడితే మాడి మసి అవక తప్పదు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే.లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ముట్టడిస్తాం. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేది లేదు.అని కె టీ ఆర్ అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్. మహమ్మద్ అలీ ఎల్ బి నగర్ ఎం ఎల్ ఏ సుదీర్ రెడ్డి ఎం ఎల్ సి లు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన..ఎమ్మెల్యే

కల్వకుర్తి అక్టోబర్ 19 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.కళాశాలలో జరగుతున్న విద్యా విధానం,మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల హాజరు పుస్తకాలను,క్లాస్ రూములు,వంటశాల, బాత్రూములు, హాస్టల్ గదులు, పరిశీలించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మించడంలో కళాశాలలు కీలకపాత్ర పోషిస్తావని గమనించి కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది.కళాశాల మరింత అభివృద్ధి చెందేందుకు విద్యార్థులకు మరింత మంచి భవిష్యత్ సృష్టించేందుకు నా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.తదుపరి వారితో సమీక్ష నిర్వహించి ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,నాయకులు హర్షి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబానికి అండగా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి.ఊర్కొండ అక్టోబర్ వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలంలో కంఠం చంద్రయ్య అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని ఊర్కొండ బిజెపి మండల యువకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడు కంఠం చంద్రయ్య ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ”5000 రూపాయలు మండల బిజెపి నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, సందీప్ కుమార్,లక్ష్మణ్ కుమార్ గౌడ్,కొమ్ము శ్రీను, బండి మల్లేష్,రాచ కొండ గోపి, ఆంజనేయులు,కిట్టు మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అమ్మవారి విగ్రహం పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

### - దాడికి నిరసనగా భారీ ర్యాలీ, తాహసిల్దార్, పోలీస్ లకు పిర్యాదు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

హైదరాబాద్ పరిధిలోని సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో అగంతకులు చొరబడి అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడ%శీ% చూసిన హిందువులు అమ్మవారి భక్తులు తీవ్రమైన ఆవేదన మరియు ఆగ్రహానికి గురయ్యారు. శనివారం రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక గాంధీ విగ్రహం నుండి అంగడి బజార్ మీదుగా ర్యాలీగా వెళ్లి తాహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాహసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ ఖాయ్యంకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా బయలుదేరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఎవ్వరు వ్యవహరించిన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని చట్టపరంగా ముందుకొచ్చి కొట్లాది హిందువులకు ప్రతిక అయిన ఆలయాలను రక్షించే దిశగా వ్యవహరించాలని హైదరాబాద్ పరిధిలోని ముత్యాలమ్మ దేవాలయలం లో అమ్మవారి విగ్రహం పై దాడి చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నప్పటికిని ఈ అల్లరి ముకలపై ప్రభుత్వాలు ఒక్క పాదం మోపాలని సూచించారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే హిందువులకు ఏకైక మార్గం ఐక్యతతో ఉండడమే, ఐక్యతతో జీవించడమే అని పిలుపునిచ్చారు. హిందువులు అనైక్యత వలనే ఇలాంటి మనోభావాలకు ఆటంకం వాటిల్లుతుందని అందరూ కలిసి ఒకే తాటిపై ఉంటే వ్యతిరేక శక్తులు పారి పోతాయని, ఆ దిశగా ప్రతి హిందువు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక వాదులు, పురోహితులు, అమ్మవారి భక్తులు, హిందువు యువతరం పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం కు ప్రత్యేక ధన్యవాదములు

### - హై లెవల్ బ్రిడ్జ్ కు కోటి యాభై లక్షలు మంజూరు చేపిచ్చిన దమ్మున్న నాయకుడు పాయం

### - పీరినాకి నవీన్ మణుగూరు మండల అధ్యక్షులు



మణుగూరు, అక్టోబర్ 19, వార్త మిర్రర్,

మణుగూరు మండలం లోని రామానుజవరం వయా గొల్లకొత్తూరు, పగిడేరు గ్రామాలను కలిపే వాగులపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణం కొరకు కోటి యాభై లక్షలు మంజూరు చేపిచ్చిన గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి మ మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపిన మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం, వారి అవసరాల కోసం తపన ఆయన నైజం గత పాలకుల నిర్లక్ష్యనికి నియోజకవర్గం మణుగూరు మండలం ఎన్నో సంవత్సరాలు పరిపాలనకు దూరం అయ్యి బలై పోయ్యింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలనలో లో పాయం గారి నాయకత్వం లో 10 నెలలు గా ప్రజలు నేరుగా వారి కష్ట సుఖలను చెప్పుకొని ప్రశాంతం గా భరోసాగా జీవిస్తున్నారు అంటే ఇది ఎమ్మెల్యే పాయం గొప్పతనం అని కొనియాడారు



## బీసీ ఎస్సీ, ఎస్టీ సంఘభవనాలను ఉపయోగం లోకి తీసుకురావాలి

మిర్యాలగూడ అక్టోబర్ 19:-( వార్త మిర్రర్) బిసి, ఎస్సి, ఎస్టీల కోసం నిర్మించిన భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ బిసి, ఎస్సి నాయకులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఆయా సామాజికవర్గాలకు గాను ఒకొక్క కోటి రూపాయలు వెచ్చించి అంబేద్కర్ భవన్, జ్యోతిరావు ఫూలే భవన్, సంత్ సేవాలాల్ భవనాలు నిర్మించి నిరుపయోగంగా ఉంచారని పేర్కొన్నారు. ఆయా సామాజిక వర్గాలు సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించలేదని వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయా సామాజిక వర్గాల కార్యక్రమాలకు ఓపెన్ చేయాలని కోరుతూ మున్సిపల్ డిఇఇ వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. ఆయా హల్ లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుని కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోతుగంటి కాశి, దాశరాజు జయరాజు, జ్వాల వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్, కోల సైదులు, చేగొండి మురలియాదవ్, వస్కుల భరత్, వి.సుధీర్ కుమార్, తిరుమలగిరి అంజి, జి.నాగేశ్వరరావు, వస్కుల కిరణ్, జి. ఇమ్మనీయల్ పాల్గొన్నారు.



## కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించే అంతర్జాతీయ వర్క్ షాప్ కు మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ అక్టోబర్ 19:- (వార్త మిర్రర్) కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22న న్యూ డిల్లీ డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సర్వే, రీ సర్వే ఫర్ అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ అనే అంశంపై అంతర్జాతీయ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది మున్సిపల్ కమిషనర్లలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కూడ హాజరు కానున్నారు. ఈ మేరకు ఆ శాఖ సంయుక్త కార్యదర్శి కునాల్ సత్యార్థి 8 మంది కమిషనర్లకు ఆహ్వాన లేఖలు పంపారు. వర్ధన్నపేట, కొడంగల్, జగిత్యాల, జడ్చర్ల, మణుగూరు, హుస్నాబాద్, మహబూబాద్ కమిషనర్లకు లేఖలు పంపించారు. గ్రామీణ ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ సమర్థవంతంగా నిర్వహించిన నేపథ్యంలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కూడ సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రపంచ దేశాల్లో ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ నిర్వహించే తీరుపై చర్చించే 2 రోజుల వర్క్ షాప్ కు రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా వర్క్ షాప్ కు వెళ్లాల్సిందిగా రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ విపి గౌతం కమిషనర్లకు అనుమతినిస్తూ లేఖలు పంపించారు.




## రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

భువనగిరి వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా (రైతుబంధు) డబ్బులు జమ చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన వార్త మిర్రర్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ దాటిపోయి మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం రైతులందరికీ ఎకరానికి 7500 రూపాయలు జమ చేయాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోజుకో మాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి మంత్రులు మాటలతో కాలం గడుపుతున్నారని అన్నారు

## చికిత్స పొందుతూ గీత కార్మికుని మృతి



మిర్యాలగూడ అక్టోబర్ 19:-( వార్త మిర్రర్)నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో కిష్టాపురం గ్రామంలో పల్లా రాములు గీత కార్మికుడు గత నెల రోజుల క్రితం తాటి చెట్టు నుండి కిందపడి నడుము చేయి విరిగిపోయినది. హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు.





## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

## చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి అక్టోబర్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. శనివారం ఆయన పట్టణంలోని వివిధ వార్డులలో నూతనంగా సుమారు 3 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. పట్టణంలోని 13, 14, 15, 18, 19, 23, 24 తదితర వార్డులలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంక్ పైప్ లైన్ల తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షిస్తూ, నాణ్యతకు పెద్ద పీట వేయాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు రోడ్డు, డ్రైనేజీలు సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడ్డారని, కమిషన్ల కోసమే చేపట్టిన కేసీఆర్ పార్కు వంటి పనులకు బదులుగా ప్రజలకు లబ్ధి చేకూరేలా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ సతీష్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ

## చాటిన రాయికల్ మండల విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

ఎస్ జిఏఫ్ జగిత్యాల జిల్లా స్థాయి 17 సంవత్సరాల మరియు 14 సంవత్సరాల బాలుల అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన రాయికల్ మండాల విద్యార్థులు రామాజీపేట ఉన్నత పాఠశాలకు చెందిన కుంట రమేష్ ట్రిబుల్ జంప్ ద్వితీయ స్థానం లో నిలిచాడు. భూపతిపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన నంద కిషోర్ హై జంప్ లో మొదటి స్థానాన్ని సాధించాడు. టీఎస్ మోడల్ స్కూల్ చెందిన శ్రీ వర్ధన్ ఐ జంపులో మొదటి స్థానాన్ని సాధించాడు. గ్రీన్వుడ్ హై స్కూల్ కు చెందిన రిషిందర్ ఐ జంపు లో ద్వితీయ స్థానాన్ని సాధించాడు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, పుర్రె రమేష్, ప్రతాప్ రెడ్డి, సత్య వర్ధన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇతర మతాల ధర్మాన్ని గౌరవిస్తూ..మన మతాన్ని ప్రతి ఒక్కరూ ప్రేమించాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగారావుపేట గ్రామ ఆంజనేయ స్వామి ఆలయంలో, రాయికల్ పట్టణ నాగారం ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర, కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయం ఆవరణ లో ఒక్కో ఆలయానికి టీటీడీ ద్వారా మంజూరైన 10 లక్షల నిధులతో భజన మందిరం నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో హనుమాన్ ఆలయ అభివృద్ధి కి 59 లక్షలు మంజూరు చేయటం జరిగింది. టిటిడి నిధులు 10 లక్షలతో ఒక్కో ఆలయం వద్ద భజన మందిరం నిర్మాణానికి భూమి పూజ చేయటం జరిగింది..హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువుల అందరిదీ...ఇతర మతాల ధర్మాన్ని గౌరవిస్తూ..మన మతాన్ని ప్రతి ఒక్కరూ ప్రేమించాలి..ఆలయంలో భజన ,ద్యానం చేయటం తో మానసిక ప్రశాంతత పొందుతాం.. రాయికల్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది, జగిత్యాల కు ధీటుగా రాయికల్ అభివృద్ధి జరిగింది. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సహకారం అందించాలి. అప్పుడే అభివృద్ధి సాధ్యం అతి త్వరగా భజన మందిరం పూర్తి చేయాలి...ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు, ప్యాక్స్ ఛైర్మెన్ లు రాజలింగం, ఏనుగు మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రావు, కొల శ్రీనివాస్, పడిగేలా రవీందర్ రెడ్డి, ముఖ్తీద్, మార్రిపెల్లి



శ్రీనివాస్ గౌడ్, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, ఆకులమల్లేశం, రాంచందర్రావు, రాజేశం, శ్రీనివాస్, ప్రవీణ్, నరేష్, ఇంతియాజ్, మహేందర్ బాబు, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీవో సుష్మ, ఈవో విక్రమ్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిదులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య

దేవరకొండ అక్టోబర్ 19 వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో వెంటనే రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ఇచ్చిన హామినలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . దేవరకొండ పట్టణం లో శనివారం నాడు సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బడ్జెట్ లో వ్యవసాయ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక బడ్జెట్ లో ఉపాధి హామీకి, రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగిందని దీనిని బట్టి చూస్తుంటే ఉపాధి హామీ లేకుండా చేసే కుట్రలో భాగంగానే కేటాయింపులు జరిగాయని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి కేవలం 36 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని కేంద్ర బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్పదేశంలో ఉన్న, అట్టడుగు వర్గాల ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదని ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్ లో ఆహార భద్రతకు 2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 2000 వేల కోట్ల రూపాయలు తగ్గించిందని. కేటాయింపులు చూస్తే ఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారంరైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతంలో70% గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్లో 86 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ఈ సంవత్సరం కూడా86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్లరూపాయలుకే టాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు




వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు విమర్శించారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకు 9600 కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించిన ప్రభుత్వం స్వల్పంగా 9652కోట్లరూపాయలుకేటాయించిందని విద్య,వైద్యానికి నిధుల కేటాయింపుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై 5 నెలలు గడుస్తున్నా నేటికీ రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు బంధు ద్వారా రుణాలు రైతుల ఖాతాలో వేయలేదని వెంటనే వేయాలని అలాగే 6 గ్యారంటీలో భాగంగా అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ ఆగస్టు 15 లోగా చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ష్ట్రంలో 60 లక్షల మంది రైతులు అరువులుగా ఉండగా కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని వెంటనే 49 వేల కోట్లు రుణమాఫీకి కేటాయించి అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజీలీ లింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య నాయకులు ఎం పర్వత రెడ్డి బుడిగ వెంకటేశం నల్లా శ్రీనివాసు ఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు గురైన

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ లో శుక్రవారం సాయంత్రం పిడుగు పాటుకు గురై నష్టపోయిన బాధితులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో కలసి సందర్శించి పరామర్శించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. విచారణ జరిపి జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గిరిధర్, సిపిఎం నాయకులు పాపిరెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కాలేశ్వరం జోన్ పోలీస్ డ్యూటీ మీట్ లో ఎస్సై శ్రీకాంత్

## రెడ్డికిప్రథమ స్థానం పలువురు ఉన్నతాధికారులు అభినందనలు



ములుగు, అక్టోబర్ 19, వార్త మిర్రర్,తాడ్వాయి పోలీసులు వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవడంతో పాటు, నేరాల శాస్త్రీయతను గుర్తించడం అంతర్గత భద్రత నియంత్రణలో తోడ్పడుతానికి నూతనంగా కాలేశ్వరం జోన్ డ్యూటీ మీట్ ను ప్రారంభించారు. అందుకు ములుగు జిల్లా నుండి తాడ్వాయి ఎస్సై ననుగంటి శ్రీకాంత్ రెడ్డి ఎన్నికయ్యారు. శనివారం జరిగిన కాలేశ్వరం జోన్ లెవెల్ డ్యూటీ మీట్ లో టాప్ స్కోర్ తో మొదటి స్థానం తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సాధించారు. ఆయనను పుష్పగుచ్చం అందించి సత్కరించారు. కాలేశ్వరం జోన్ లెవెల్ డ్యూటీ మీట్లో టాప్ స్కోర్ తో మొదటి స్థానం సాధించిన, కాలేశ్వరం జోన్ తరపున తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ డ్యూటీ మీట్ 2024లో ప్రథమ స్థానం సాధించినందుకు, పలువురు ఉన్నతాధికారులు అభినందనలు తెలిపారు.



## సబ్ డివిజన్ పరిధిలో ఎల్ ఆర్ ఎస్ పరిశీలన

## పూర్తి చేయాలి లిసబ్ కలెక్టర్ నారాయణఅమిత్

మిర్యాలగూడ, అక్టోబర్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని ఇళ్ల స్థలాలు, లే అవుట్లను వారం రోజుల్లో ఎల్ఆర్ఎస్ పరిశీలన పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీ ఓలు బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారుల దరఖాస్తులు వాటి సంబంధించిన పత్రాలు, స్థలం క్షుణ్ణంగా పరిశీలించి ఎల్ఆర్ఎస్ కు సిఫార్సు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓలు ఎం. శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, శారద, ఎంపీఓలు మాతంగి రమేష్, అలి, ఏఈలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అఖిల శారీ మందిర్ ప్రారంభోత్సవ

## కార్యక్రమంలో పాల్గొన్న : బద్దం ధనుంజయ్ గౌడ్

### - బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఘనంగా సన్మానించిన అఖిల శారీ మందిర్ నిర్వాకులు

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి

నాగోల్ లో మమతా నగర్ రోడ్ నెంబర్ 3 లో నూతనంగా పట్టు వస్త్రాలకు పెట్టిన పేరు "అఖిల శారీ మందిర్" ప్రారంభోత్సవానికి అతిథిగా పాల్గొన్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగోల్ లో గొప్ప పేరు ఉన్న అఖిల శారీ మందిర్ పట్టు వస్త్రాల నిలియంగా మన ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు అఖిల శారీ మందిర్ వారు పేద, మధ్యతరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేలా నాణ్యమైన వస్త్రాలను నేటి సమాజానికి తగ్గట్టుగా ఫ్యాషన్ వస్త్రాలతో మహిళలను ఆకట్టుకునేలా వ్యాపారం చేయాలని అన్నారు అనంతరం అఖిల సారీ మందిర్ నిర్వాహకులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఘనంగా సన్మానించారు



## ఆత్మహత్య యత్నం పాల్పడ్డ గురుకుల విద్యార్థిని

మిర్యాలగూడ, అక్టోబర్ 19:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థిని ఇంటి వద్ద కలుపు నివారణ మందు సేవించి పాఠశాలకు వచ్చి అస్వస్థతకు గురైంది.పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం సాత్ తండాకు చెందిన విద్యార్థిని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. దసరా సెలవులకు వెళ్లి శుక్రవారం తండ్రి సైదాతో కలిసి పాఠశాలకు వచ్చింది. సాయంత్రం 8 గంటల సమయంలో విద్యార్థిని అస్వస్థతకు గురి కావడంతో వెంటనే పాఠశాలలో ఉన్న ఏఎన్ఎంతో ప్రథమ చికిత్స చేయించారు. అప్పుడు తాను ఇంటి వద్ద పురుగుల మందు తాగినట్లు వెల్లడించింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థిని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, ప్రిన్సిపాల్ సరిత, విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్.స్వాతి, సైదాలు అక్కడే ఉన్నారని తెలిపారు. విద్యార్థిని వద్ద ఒక లెటర్ లభ్యమైనట్లు వెల్లడించారు. ఈ విషయంపై శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు.



## గీత కార్మికులకు పోరాటయోధుడు ధర్మబిక్షం..

## గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్.

సంస్థాన్ నారాయణపురం.అక్టోబర్.19.( వార్త మిర్రర్) గీత కార్మికులకు వీరోచిత పోరాటయోధుడు బొమ్మగాని ధర్మ బిక్షం అని జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ అన్నారు, యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గీతా పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను ధర్మ బిక్షం విగ్రహం దగ్గర ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి లర్పించారు,గీత పనివరల సంఘం అధ్యక్షులు నీళ్ల గాలయ్య ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేసిన యోధుడు ధర్మబిక్షమన్నారు,వన పెంపకానికి హక్కుల సాధన కోసం కృషి చేసిన నాయకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొగుదాల సత్తయ్య, పాలకుర్ల యాదయ్య, వీరమల్ల యాదయ్య, బద్దం యాదయ్య, సుర్వి నరసింహ,ముత్యాలు, కృష్ణయ్య, పెద్దగోని విష్ణు, బద్దం బాలరాజు,నీళ్ల యాదయ్య, బోడిగె యాదయ్య, నరసింహ,బొమ్మగోని చంద్రయ్య,నాతి సత్తయ్య, చెదురుపల్లి రాజు, బాలగొని దశరథ, బొమ్మని రఘు, మొగుదాల అబ్బయ్య, విరమళ్ల జంగయ్య, బద్దం బిక్షం, అంతటి ఇస్తారు,బత్తిని మల్లేష్ పాల్గొన్నారు



## ఐఎన్టియుసి లింగ వారి

## గూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా కురువతి శ్రవణ్

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 19:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని లింగ వారి గూడెంలో ఐఎన్టీయూసీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కురువతి శ్రవణ్ కుమార్ ను ఐఎన్టియుసి మండల అధ్యక్షులు దౌల గణేష్ నియామక పత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు పూలమోని శంకర్, ఉపాధ్యక్షులు గుండు రాజు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన శ్రీ రామ్ శివకుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 19.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాల కిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, యశోద బాయి మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం ను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ పి సుభాష్ ఉన్నారు.

## అక్టోబర్ 21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

## ..జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 19 పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సంస్మరణ లో భాగంగా ఈ నెల 21న "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమంలో స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలియజేయడం జరిగింది. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31వ (తేది :21- 10- 2024 నుండి 31 -10 -2024) వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.



## టీఎన్జీవో జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కొమ్ము శైలందర్

## కొత్తపల్లి గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శి

దేవరకొండ అక్టోబర్ 19 వార్త మిర్రర్

నల్గొండ పట్టణంలో శనివారం నాడు టీఎన్జీవో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శులు ఎన్నిక లో రాష్ట్రస్థాయిలో నాయకులు పాల్గొని జిల్లాస్థాయి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నిక లో భాగంగా నల్లగొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నేరేడు గొమ్ము మండలం కొత్తపల్లి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీగా నిధులు నిర్వహిస్తున్న దేవరకొండ పట్టణానికి చెందిన కొమ్ము శైలేందర్ ఎన్నికయ్యారు. వారితోపాటు జాయింట్ సెక్రెటరీగా బొల్లెపల్లి శంకరయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఓర్సు సత్యనారాయణ తెలంగాణ టీఎన్జీవో దేవరకొండ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ గా గోరేటి జంగయ్య ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొమ్ము శైలేందర్ మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించిన వారికి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి డివిజన్ స్థాయి నాయకులకు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పట్ల పోరాడత అని వాటిని పరిష్కరించే దిశ గా పనిచేస్తానని వారు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎన్నుకుంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా వారు ఎదురుకుంటున్న ఇబ్బందులు పరిష్కరించే దిశగా పనిచేస్తానని వారు తెలియజేశారు.

# గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

## గీత పనివారల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కుంభం జయరాములు



దేవరకొండ అక్టోబర్ 19 వార్త మిర్రర్ :కల్లుగీత వృత్తిరక్షణ, వృత్తిదారుల హక్కుల సంక్షేమం కోసం ఏర్పాటైన గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవాలను దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని గీత పనివారల సంఘం దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కుంభం జయరాములు పిలుపునిచ్చారు. శనివారం నాడు పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృత్తిరక్షణ, ఆధునీకరణ, ఉపాధి గ్యారెంటీ లక్ష్యంగా గీత వృత్తిదారులు కార్య క్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1957లో నాటి వరంగల్ జిల్లా గార్లలో ఏర్పడిన గీత పనివారల సంఘం నిర్వహించిన చారి త్రాత్మక ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా వేలం విధానం రద్దు చేయ బడి కల్లు గీత సహకార సంఘాలకు, టిఎఫల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. చెట్లపై నుండి పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్రేషియా, పెన్షన్, వన పెంపకానికి భూమి, కల్లు గీత వృత్తి ఆధునీకరణకు ప్రభుత్వాలతో పోరాడి సాధిం చుకున్నట్లు తెలిపారు. మద్య నిషేధం పేరుతో కల్లు గీత వృత్తి రద్దుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో జరిగిన అన్ని కుట్రలను విచ్చిన్నం చేసి జాతీయ స్థాయిలో గీత పనివారల సంఘం అగ్రనాయకులు ధర్మ భిక్షం, ఎస్.కుమారన్ నేతృత్వంలో వృత్తిని రక్షించుకున్నామని, ఈ పోరాటంలో గీత పనివారల సంఘం ప్రముఖ పాత్ర వహించిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నాడు దేవరకొండ నియోజకవర్గం కేంద్రంలో జరిగే గీత పనివారల సంఘం 67వ వార్షికోత్సవ కార్యక్రమానికి కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం సీనియర్ నాయకులు చింతపల్లి పుల్లయ్య, డివిజన్ ఉపాధ్యక్షులు కాటం గోవర్ధన్, జూలూరి మహేష్, మట్టపల్లి రాములు, యాదయ్య ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజాపాలన ధ్యేయం

## -పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మందమర్రి అక్టోబర్ 19: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. శనివారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 2.80 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులలో బాగంగా మందమర్రి(వి)లో చేపట్టనున్న సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు.నియోజకవర్గంలోని గ్రామాల్లో సరైన శానిటేషన్ వ్యవస్థ లేకపోవడంతో గ్రామాల్లో దుర్గంధం వెదజల్లి అనేక మంది ప్రజలు రోగాల బారిన పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని అన్నారు.అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే మార్నింగ్ వాక్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు.మందమర్రి,చెన్నూర్, క్యాతనపల్లి మున్సిపాలిటీ లలో అమృత స్కీం అమలు చేసేందుకు పెద్దపల్లి ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి అమలుకు కృషి చేశామని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపం తలెత్తకుండా కాంగ్రెస్ నాయకులు అధికారులు దృష్టి సారించాలని సూచించారు చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని సోమనపల్లిలో 125 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు చేశానని వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. అలాగే మందమర్రి(వి), అందుగుల పేట పులిమడుగు గ్రామ శివారులో ఉన్న పెద్దవాగుపై మూడు చోట్ల బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని త్వరలోనే నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ సతీష్ కుమార్, ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు ఎంపికి ఘన సన్మానం... పట్టణంలో అభివృద్ధి పనుల ప్రారంభానికి వచ్చిన పెద్దపల్లి ఎంపి వంశీ కృష్ణను పట్టణ కాంగ్రెస్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే చెన్నూర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు తుంగపిండి విజయ్ కుమార్,రమేష్,వీరన్న,సట్ల సంతోష్ లు పాల్గొన్నారు.

# విద్యా పర్యాటకంతో విద్యార్థులకు విజ్ఞానం వినోదం

## ఎడ్యుకేషనల్ టూరిజం ఐటెనరరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## ఉచిత, రాయితీ ప్రవేశాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థలకు పిలుపు



విశాఖపట్టణం వార్త మిర్రర్ పర్యాటక రంగాన్ని అన్ని వర్గాల వారికీ చేరువ చేయాలనే సంకల్పంతో.. విశిష్టతలను, విశేషాలను విద్యార్థులకు తెలియ జేయాలనే ఉద్దేశంతో మూడు సెక్టార్లలో ఎడ్యుకేషనల్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా విద్యార్థులకు వినోదం, విజ్ఞానం లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విద్యా పర్యాటకం ద్వారా విద్యార్థులకు చారిత్రక ప్రదేశాల విశేషాలు, విశిష్టతలు తెలుస్తాయని అన్నారు. ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా ప్రవేశ పెట్టిన నూతన విధానానికి జిల్లా కలెక్టర్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. గాయత్రీ విద్యాపరిషత్, అగనంపూడి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో స్థానిక కలెక్టరేట్ నుంచి బయలుదేరిన విద్యా పర్యాటక ఐటెనరరీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పర్యాటక, విద్యా, ఫారెస్ట్, మత్స్యశాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషనల్ టూరిజంలో భాగంగా విద్యార్థుల సౌలభ్యం నిమిత్తం జిల్లాలోని వివిధ పర్యాటక కేంద్రాలను అనుసంధానం చేశామని, వాటిల్లో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే వారికి ఉచితంగా, ప్రయివేటు విద్యా సంస్థల వారికి రూ.10 కనీస రుసంతో ప్రవేశాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. మెరైన్ మ్యూజియం ఎడ్యుకేషనల్ టూర్లో భాగంగా సాగరతీరంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శిం చవచ్చన్నారు. సీ హారియర్ మ్యూజియం, టీయూ-167, ఐఎన్ఎస్ కురుసురా సబ్మెరైన్, మారిటైమ్ మ్యూజియంలను విద్యార్థులు సందర్శించవచ్చని గైడ్ లు విశేషాలను తెలుపుతారని వివరించారు. టైడ్ పూలింగ్కు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. దీని ద్వారా భూమి, జీవావరణ శాస్త్రంపై అధ్యయనం చేసేందుకు విద్యార్థులకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. జీవ వైవిధ్య పర్యటనలో భాగంగా పర్యావరణంలోని జీవరాశుల అధ్యయనాన్ని చేసే అవకాశం లభిస్తుందన్నారు. ఇందిరా గాంధీ జులాజీకర్ పార్క్, కావులుప్పాడ సమీపంలోని బయోడైవర్సిటీ పార్కును సందర్శించవచ్చని, కంబాలకొండ అభయారణ్యంలో కొన్ని ట్రెక్కింగ్ అనుభవాలను కూడా విద్యార్థులు సొంతం చేసుకోవచ్చని సూచించారు. తీర పర్యావరణ వ్యవస్థ యాత్రలో భాగంగా ఏయూలోని జీవశాస్త్ర ప్రయోగశాలని విద్యార్థులు సందర్శించవచ్చని, మడ అడవుల పరిశోధన కేంద్రం ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా మ్యూజియం చూసే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ యాత్ర ద్వారా పర్యావరణ పరిక్షణకు ఆయా జీవులు ఏ విధంగా దోహదపడతాయో, ప్రకృతిని ఎలా కాపాడుకోవాలనే అంశాలపై విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా తీర ప్రాంత పరిశోధనలకు సంబంధించి మెరైన్ లైవ్ వాక్ కూడా అనుసంధానం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, డీఈవో చంద్రకళ, మారిటైం బోర్డు అధికారి సుబ్బిరెడ్డి, ఫారెస్ట్, మత్స్య శాఖల అధికారులు, టూరిజం కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, టూరిజం శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపకార్ కప్- సీజన్

## 2 మెగా క్రికెట్ టోర్నీ ఈ నెల 20 నుంచి ప్రారంభం

విశాఖపట్నం వార్త మిర్రర్ 12 రోజుల పాటు క్రికెట్ పండగ టోర్నీ లో పాల్గొంటున్న 450 మంది ప్లేయర్ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపకార్ కప్-2024 సీజన్ 2 మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు అందచేసే టీ షర్ట్స్ ను ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు విడుదల చేశారు ఆరిలోవ లోని ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి జరిగే టోర్నమెంట్ లో 24 ఫ్రాంచైజీలు నుంచి 450మంది ప్లేయర్ల పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పినాకల్ మైదానంలో మ్యాచ్ లు జరుగుతాయిని ప్రతి మ్యాచ్ కు లైవ్ ఉంటుందని చెప్పారు. ప్రముఖ సినీ నటులు ఉపేంద్ర బాబు పుట్టినరోజు సందర్బంగా ఈ నెల 29న టోర్నమెంట్ లో విజేత జట్టు కు లక్షా 20వేల రూపాయలు, రన్నర్ జట్టు కు 60వేల రూపాయలు, తృతీయ జట్టు కు 30వేలు రూపాయలు ఫ్రైజ్ మనీ ఇస్తున్నట్టు పేర్కొన్నారు యువత చెడు దారిన పట్టకుండా పెద్ద ఎత్తున స్పోర్ట్స్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. నవంబర్ లో రాష్ట్ర స్థాయి వాలిబాలీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు క్రీడలు వలన మనస్సు ఉల్లాసంగా ప్రశాంతంగా ఉంటుందని చెప్పారు. డాక్టర్స్, జర్నలిస్టుల, అధికారులు తదితర ఆరు జట్లు తో ఫ్రెండ్లీ మ్యాచ్ కూడా నిర్వహిస్తున్నట్టు చెప్పారు పినాకల్ మైదానంను క్రికెట్ స్టేడియంగా తీర్చి దిద్ధి యువత కు అంకితం చేయాలని ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేనేజర్ సుధీర్, 24 ఫ్రాంచైజీల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు,ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సుదీర్,రెహ్మాన్, నాగు,నవీన్



## అన్న సమారాధనకు

## రూ.15000 విరాళం అందజేసిన వాసుపల్లి

విశాఖపట్నం వార్త మిర్రర్ దక్షిణ నియోజకవర్గ 39వ వార్డు చిలకపేటలో జరుగుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే, ఆ నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.15000 విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో శనివారం ఉదయం దక్షిణ నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్ సమక్షంలో చిలకపేటలో ఏర్పాటుచేసిన దేవి నవరాత్రి నిర్వాహకులకు రూ.15000 నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ముందుగా ఈనెల 25 తేదీన ఆదివారం మధ్యాహ్నం అన్న సమారాధనను వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించాలని ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ చిలకపేట యువకులు, మహిళలు కలిసి నిర్వహిస్తున్న ఈ దసరా ఉత్సవాలు అంబరాన్నంటాయన్నారు. అమ్మవారి కరుణాకటాక్షం వారందరికీ కలగాలని ఆకాంక్షించారు. వాసుపల్లి గణేష్ కుమార్ అధికారంతో సంబంధం లేకుండా అందిస్తున్న సేవలు, సహాయ సహకారాలు పట్ల కమిటీ సభ్యులు, దక్షిణ నియోజకవర్గ ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆదినారాయణ, ఆదిలక్ష్మి, రాజేష్, ధనరాజు అప్పల రాజు, గంగిరి నూకరాజు, వైసిపి నాయకులు గనగళ్ల రామరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న రైతులకు పట్టాలు అందజేస్తాం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ అక్టోబర్ 19:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మండలంలోని రైతు వేదికలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ సమస్యలకు, పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు, జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదని హెచ్చరించారు.అనంతరం డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్ , బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, బాలు నాయక్ లతో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమంకార్యక్రమం ప్రతీవారం ఆయా మండలాల



అధికారుల సమక్షంలో కొనసాగుతుందన్నారు.అడవిదేవులపల్లి మండలంలో అత్యధికంగా రైతులు భూమి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అందరికీ న్యాయం చేయాలని భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న ప్రతీ రైతుకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి.

## ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి.





ములుగు, అక్టోబర్ 19,వార్త మిర్రర్, అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్: బక్కి వెంకటయ్య. జిల్లా కలెక్టర్, ఎస్పిల పనితీరు భేష్.చైర్మన్ కితాబు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అధ్యక్షతన ఎస్ పి షబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ , ఎస్పీ శభరిష్ పుష్ప గుచ్చులు ఇచ్చి ఘన స్వాగతం పలికినారు.అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయం లో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి . హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, ఆర్డిఓ కె. సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ , బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా అధికారులు, తాహసిల్దార్లు, ఎం పి డి ఓ లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కసారిగా పెరిగిన మందుల రేట్లు.. సామాన్యుడికి మరింత భారం

గత కొన్ని రోజులుగా ధరలు పెంచాలంటూ ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఒత్తిడి తెస్తున్న సంగతి తెలిసిందే. చివరకు %చీఖిూ% (నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ) ధర పెంచడానికి అంగీకరించింది. ఉప్పు కొనేటట్టు లేదు.. పప్పు తినేటట్టు లేదు. మార్కెట్లో ఏ వస్తువును పట్టుకున్నా.. రేట్లు మండిపోతున్నాయి. బండిలో పోసే పెట్రోల్ దగ్గర నుంచి వంటింట్లో వాడే సిలిండర్ వరకు అన్నీ గుదిబండగా మారాయి. అటు టోల్ రేట్లు కూడా మోత మోగిస్తున్నాయి. ఇదే సమయంలో రోగమొస్తే కొనే మందు బిళ్లల రేట్లు కూడా పెరగడం.. సామాన్యుడిపై పిడుగు పడ్డంత పనయింది. ఆరోగ్య బీమా–జీవిత బీమా రంగంలో ఉపశమనం లభించే సూచనలు కనిపిస్తుండగా, ఆరోగ్య రంగంలో కూడా ఆందోళనకరమైన వార్తలు వస్తున్నాయి. ఎనిమిది నిత్యావసర మందుల ధరలు పెరిగాయి. ఆస్తమా, టీబీ, ఆస్తమా, తలసేమియా, గ్లకోమా వంటి అనేక ఔషధాల ధరలను కేంద్రం ఒక్కసారిగా యాభై శాతం పెంచింది. గత కొన్ని రోజులుగా ధరలు పెంచాలంటూ ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఒత్తిడి తెస్తున్న సంగతి తెలిసిందే. చివరకు %చీఖిూ% (నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ) ధర పెంచడానికి అంగీకరించింది. ఔషధాల తయారీకి వివిధ పదార్థాల కొనుగోలు ఖర్చు పెరగడం, ఉత్పత్తి వ్యయం పెరగడం వల్ల కంపెనీలు గత ధరకు మందులను విక్రయించలేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. అదే ఈ నిర్ణయానికి కారణం. అయితే, రోగులే కాదు, వైద్య సంఘంలోని కొంత భాగం కూడా చేరింది. అయితే ఇది ఏ విధంగానూ ఆమోదయోగ్యం కాదంటున్నారు వైద్య నిపుణులు. మన దేశంలో ఎక్కువగా కనిపించే వ్యాధులలో ఆస్తమా, గుండె జబ్బులు, కంటి జబ్బులు ఉన్నాయి. అక్కడ పైలోకార్పైన్, అట్రోపిన్ వంటి మందుల ధరలు పెంచారు. తలసేమియాతో బాధపడుతున్న దురదృష్టకర పిల్లల చికిత్సలో డిఫెరోక్సమైన్ ఒక ముఖ్యమైన మందు. దీని ధర కూడా పెరిగింది. మందుల ధరలను పెంచి పేద ప్రజల భుజాలపై కొత్త భారం మోపవద్దని ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నారు సామాన్యులు. ఇప్పటికే పెరిగిన గ్యాస్ నిత్యవసరాల వస్తువుల ధరలతో సతమతమవుతున్నాం.. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచితే మధ్య తరగతి కుటుంబాలు ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు సామాన్యులు. మరోవైపు ఈ యాంత్రిక జీవనంలో మనుషులకు గతంలో ఎన్నడూ లేనంతగా వ్యాధులు, జబ్బులు వస్తున్నాయి. వాటి నుంచి ఉపశమనం పొందేందుకు ఎన్నో రకాల ఔషధాలు వాడాల్సి వస్తోంది. దీర్ఘకాలిక రోగాలు ఉన్న వాళ్లకు రోజూ బిళ్లలు మింగక తప్పని పరిస్థితి. ఇప్పుడు పెరిగిన రేట్లతో మందులు కొనలేక అవస్థలు పడుతున్నారు జనం.



# టాటా స్టీల్‌ను కాపాడేందుకు తన ఉద్యోగాన్ని వదులుకున్న రతన్ టాటా

రతన్ టాటాతో టాటా స్టీల్ అనుబంధం చాలా ప్రత్యేకమైనది. ఈ సంస్థ అతని కెరీర్‌లో ప్రారంభాన్ని అందించడమే కాకుండా, నాయకత్వ నైపుణ్యాలను మరియు వ్యాపారాన్ని నిర్వహించడంలో అనుభవాన్ని కూడా నేర్పింది. టాటా స్టీల్ యొక్క ప్రశాంతత.. రతన్ టాటా కెరీర్ ప్రారంభానికి టాటా స్టీల్, టాటా గ్రూప్‌లోని అత్యంత ముఖ్యమైన కంపెనీలలో ఒకటి. %×దీవీ% నుండి లాభదాయకమైన ఆఫర్‌లను తిరస్కరించి, 1961లో టాటా స్టీల్‌లో చేరిన రతన్ టాటా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఈ నిర్ణయం అతని కెరీర్‌కు కీలకం కావడమే కాకుండా టాటా స్టీల్‌తో లోతైన అనుబంధానికి దారితీసింది.టాటా స్టీల్‌కు అద్భుతమైన చరిత్ర ఉంది. జమ్‌సెట్జీ టాటా దీనిని 1907లో ప్రారంభించారు. భారతదేశంలో మొట్టమొదటి ప్రైవేట్ స్టీల్ కంపెనీగా అవతరించింది. ముఖ్యంగా స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత దేశ పారిశ్రామిక ప్రగతిలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించింది. స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశానికి ఉక్కు చాలా అవసరం అయినప్పుడు టాటా స్టీల్ భారతదేశానికి కీలకంగా మారింది. ఉక్కు ఉత్పత్తిలో ఈ కంపెనీ దేశానికి వెన్నెముకగా నిలుస్తోంది. టాటా స్టీల్ ప్రస్తుతం ఒక్కో షేరు ధర దాదాపు రూ.159తో దాదాపు రూ.2 లక్షల కోట్లుగా ఉంది. మరోవైపు రతన్ టాటా ఒకసారి విడిచిపెట్టిన కంపెనీతో పోలిస్తే, తొమ్మిది రెట్లు తేడా ఉంది. ఐబీఎం మార్కెట్ క్యాప్ దాదాపు రూ. 1.8 లక్షల కోట్లు. ఇది టాటా స్టీల్ కంటే చాలా ఎక్కువ. జేఆర్‌డీ టాటా సూచనల మేరకు రతన్ టాటా ఈ ఆఫర్‌ను వదులుకున్నారని తెలుస్తోంది. రతన్ టాటా తన ప్రతిభను వేరొకరి కంపెనీ ఎదుగుదల కోసం వెచ్చించడం ఇష్టం లేదు. అందుకే టాటా స్టీల్‌లో చేరాలని రతన్ టాటాను కోరారు. జేఆర్‌డీ టాటా సలహాను పట్టించుకోకుండా రతన్ టాటా టాటా స్టీల్ బాధ్యతలు చేపట్టారు.



# నేడే మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం

## - అధ్యక్ష కార్యదర్శులుగా బెల్దే రమేష్,బచ్చు నగేష్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19:మేడ్చల్– మల్కాజ్గిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులుగా బెలిదే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తా లు ఆదివారం కీసర లోని కేబీఆర్ ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా,ఎమ్మెల్సీ బుగ్గారపు దయానందం గుప్తా, ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ కుమార్ సంఘీ గుప్తా, మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తాలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో నేతి రాముల గుప్తా,రేణిగుంట్ల గణేష్ గుప్తా,చింతల రవికుమార్ గుప్తా,ఉప్పల శారద గుప్తా,అర్థం లక్ష్మయ్య గుప్తా,బచ్చు విలాస్ గుప్తా, కొండే మల్లికార్జున గుప్తా,ఇరుకుల రామకృష్ణా గుప్తా, అగిర్ వెంకటేష్ గుప్తా,తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా, గంప శ్రీనివాస్ గుప్తా,పసుపునూరి హరినాథ్ గుప్తా,గన్ను తిరుపతయ్య గుప్తా,తాడేపల్లి వెంకటేశం గుప్తా,చందా నాగభూషణం గుప్తా,పెద్ది నాగరాజు గుప్తా,కటకం శివకుమార్ గుప్తా,చింతా బాలయ్య గుప్తా, సముద్రాల హరినాథ్ హాజరవుతారని,జిల్లాలోని ఆర్యవైశ్య ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు బెల్దే రమేష్ గుప్తా,బచ్చు నగేష్ గుప్తాలు కోరారు.

# యూనివర్సిటీ వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయానికి గురిచేసి అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి.... డాక్టర్ కరాటే రాజు నాయక్



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 19 .. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది యూనివర్సిటీల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్,గిరిజన చైతన్య వేదిక అధ్యక్షుడు డా. కరాటే రాజు నాయక్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు ప్రకటించిన వీసీల నియామకాల్లో గిరిజన ప్రొఫెసర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని కరాటే రాజు నాయక్ తెలిపారు..ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు పాత్రికేయు సమావేశంలో డాక్టర్ కరాటే రాజు నాయక్ మాట్లాడుతూ ఎలాంటి అనుబంధ కళాశాలలు లేని ప్రభుత్వ గుర్తింపు కూడా సరిగా లేని మహిళ యూనివర్సిటీ కి గొప్ప ప్రతిభ ఉన్న గిరిజన మహిళ ప్రొఫెసర్ అయిన ప్రొఫెసర్ సూర్యదనున్జాయ్ కి ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ఇవ్వడమంటే గిరిజన మహిళ ప్రొఫెసర్ ని అవమానించడమే అవుతుంది అని కరాటే రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు,అదేకాక రాష్ట్రంలో 9 యూనివర్సిటీలకు వీసీ లకు ఒక్క గిరిజన ప్రొఫెసర్ ని కూడా వీసీ గా నియమించకపోవడం సిగ్గు చేటు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు ముఖ్యంగా బంజారా ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాడని అందుకు ఉదాహరణలు విద్య కమిషన్ లో ఒక్క బంజారా ప్రొఫెసర్ కి కానీ విద్యావంతులకు ఇవ్వకపోవడం అలాగే ఎడ్యుకేషన్ అడ్వైసరి కమీటీలో మరియు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో కూడా ఒక్క గిరిజన మేధావులకు ఇవ్వకపోవడం గిరిజనులకు అవమానించడమే అవుతుందని కరాటే రాజు నాయక్ తెలిపారు ప్రతి తండా కదిలి గిరిజన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ని చేసి అధికారం ఇస్తే 10 నెలలుగా 12 శాతం ఉన్న గిరిజనులకు గిరిజన శాఖాకు గిరిజన మంత్రి లేకపోవడంతోనే ఇది గిరిజన వ్యతిరేక ప్రభుత్వం అని తెలుస్తుందన్నారు.. గిరిజన శాఖకు బంజారా మంత్రిని చేయకపోతే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దింపుడు ఖాయమని కరాటే రాజు నాయక్ హెచ్చరించారు..



# ఓయూ నూతన వీసీ కుమార్ మొగులారం ను ఘనంగా సన్మానించిన అబ్దుల్ ఖదీర్ ఖాన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 19.... ఉస్మానియా యూనివర్సిటీ నూతన వైస్ చాన్స్ లర్ గా కుమార్ మొగులారం శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాన్ టీచింగ్ ఉద్యోగ సంఘాల నేత అబ్దుల్ ఖదీర్ ఖాన్ బృందం నూతన వీసీ కుమార్ మొగ్లారం ను శాలువా కప్పి అభినందనలు తెలిపారు.



# డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ని కలసిన నూతన ఈఈ వెంకట సాయి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ అక్టోబర్ 19....జిహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకట్ సాయి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సికింద్రాబాద్ అభివృద్ధి, మునిసిపల్ సౌకర్యాల విస్తరణ, ప్రజల సమస్యలు మొదలైన అంశాలపై చర్చించారు. డిప్యూటీ మేయర్ వెంకట్ సాయి కి తమ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డి ఈ సువర్ణ, ఏఈ వేణు, వర్క్ ఇన్స్పెక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.